Awareness Programme on “Indian Air Force Recruitment”

Organized by: Placement & Guidance Cell

13th February, 2020

Resource Person: Mr. Narendra Kumar Kar, Warrant Officer, Indian Air Force

# Report

**Placement and Guidance Cell of KBN College organized Students Awareness Programme on ‘Indian Air Force Recruitment’ on 13th February, 2020. Mr. Narendra Kumar Kar, Warrant Officer from Indian Air Force was the Resource Person for this Programme. He addressed the students about Indian Air Force challenges and duties.**

**He created awareness among the students about how to recruit in Air force and how to apply for these jobs. Guidelines for job applications were also discussed. Students clarified their queries by interacting with the Mr. Narendra. Mr. B. Srinivasa Reddy, Placement Officer coordinated this event.**

# NEWSPAPER CLIPPINGS

## ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి



మాట్లాడుతున్న నరేంద్ర కుమార్

**ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్ర కుమార్**

**వన్‌టౌన్, ఫిబ్రవరి 13 :** భారత ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటికి తగిన అర్హతలు యువత పెంపొందించుకోవాలని ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం కేబీఎన్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్ విభాగ ఉద్యోగాలకు అర్హులుగా ఉంటారన్నారు. యువత తన భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ఎయిర్‌ఫోర్స్ రంగాన్ని ఎంచుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిణి కె.ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధిని పొందేందుకు అవసరమైన అర్హతలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమశాఖ మేనేజర్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 14 February 2020
https://epaper.andhrajyothy.com/c/48992549

## ఎయిర్ ఫోర్స్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహన

**వన్‌టౌన్, ఫిబ్రవరి 13 (ప్రభన్యూస్):** భారత వైమానిక దళ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటికి తగిన అర్హతలను యువత పెంపొం దించుకోవాలని ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ కృష్ణా జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎయిర్ పోర్స్ ఉపాధి అవకాశాలపై అవగాహనా కార్యక్రమాన్ని పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో గురువారం నిర్వహిం చారు. ఈసందర్భంగా వక్తగా హాజరైన నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రథమ సంవ త్సరం చదువుతున్న విద్యార్థులు ఎయిర్ ఫోర్స్ విభాగ ఉద్యోగాలకు అర్హులుగా ఉంటారన్నారు. దేశానికి సేవలందించ టమే కాకుండా మంచి జీత భత్యాలను పొందేందుకు ఈ రంగం చాలా ముఖ్య మయిందన్నారు. అదేవిధంగా యువత తమ భవిష్యత్‌ను ఉత్తమంగా తీర్చి దిద్దుకునేందుకు కూడా ఎయిర్‌ఫోర్స్ రంగాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. జిల్లా సంక్షేమాధికారిణి కే. ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. అందులో భాగంగానే ఎయిర్‌ఫోర్స్‌లో ఉన్న అవకాశాలపైఅవగాహనాసదస్సులునిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ. వర ప్రసాద్, సంక్షేమ శాఖ మేనేజర్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్. శ్రీనివాసరెడ్డి, అర్చన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాస్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్రకుమార్

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 14 February 2020
https://epaper.prabhanews.com/c/48993593

ఈనాడు
epaper.eenadu.net

## ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి




మాట్లాడుతున్న ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారెంట్ అధికారి నరేంద్రకుమార్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** భారత ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటికి తగిన అర్హతలను యువత పెంచుకోవాలని ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారెంట్ అధికారి నరేంద్రకుమార్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఏపీ యువజన సర్వీసులశాఖ కృష్ణా జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియేట్, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాలకు అర్హులుగా ఉంటారని అన్నారు. దేశానికి సేవలందించడమే కాకుండా మంచి జీతభత్యాలను పొందేందుకు ఈ రంగం చాలా ప్రధానమని అన్నారు. జిల్లా యువజన సంక్షేమ అధికారి కె.ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, యువజన సంక్షేమ శాఖ మేనేజర్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారులు ఎన్.శ్రీనివాసరెడ్డి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

Date : 14/02/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI ) PageNo : Page 12

## ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

### ఎయిర్‌ఫోర్స్ అథారిటీ ఆఫీసర్ నరేంద్రకుమార్

**వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ):** భారత ఎయిర్‌ఫోర్స్‌రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాష్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్రకుమార్ అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ కృష్ణాజిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్ ఉపాధి అవకాశాలపై కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా హజరైన ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్ విభాగ ఉద్యోగాలకు అర్హులుగా ఉంటారన్నారు. దేశానికి సేవలందించటమే కాకుండా మంచి జీతభత్యాలను పొందేందుకు ఈ రంగం చాలా ముఖ్యమైంన్నారు. అంతేకాకుండా యువత తమ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు కూడా ఎయిర్‌ఫోర్స్ రంగాన్ని ఎంచుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారిణి కే.ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ



మాట్లాడుతున్న నరేంద్రకుమార్

యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎయిర్‌ఫోర్స్‌లో ఉన్న అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధి పొందేందుకు అవసరమైన అర్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మేనేజర్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ ఎస్.శ్రీనివాసరెడ్డి, అర్చన పాల్గొన్నారు.

సాక్షి
Fri, 14 February 2020
https://epaper.sakshi.com/c/48993457

## ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు

### – ఎయిర్‌ఫోర్స్ అథారిటీ ఆఫీసర్ నరేంద్రకుమార్



మాట్లాడుతున్న ఆఫీసర్ నరేంద్రకుమార్



అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, కళాశాల యాజమాన్యం

**ప్రజాశక్తి – వన్‌టౌన్**

భారత ఎయిర్‌ఫోర్స్ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటికి తగిన అర్హతలను యువత పెంపొందించుకోవాలని ఎయిర్‌ఫోర్స్ అథారిటీ సికింద్రాబాద్ డివిజన్ మాస్టర్ వారంట్ ఆఫీసర్ నరేంద్రకుమార్ అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ కృష్ణా జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధి అవకాశాలపై అవగాహనా కార్యక్రమాన్ని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్ విభాగ ఉద్యోగాలకు అర్హులుగా ఉంటారన్నారు. దేశానికి సేవలందించటమే గాకుండా మంచి జీతభత్యాలను పొందేందుకు ఈ రంగం చాలా ముఖ్యమైందన్నారు. అంతేగాకుండడా యువత తమ భవిష్యత్‌నుఉ ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు కూడా ఎయిర్‌ఫోర్స్ రంగాన్ని ఎంచుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారిణి కె. ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎయిర్‌ఫోర్స్‌లో ఉన్న అవకాశాలపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎయిర్‌ఫోర్స్‌లో ఉపాధిని పొందేందుకు అవసరమైన అర్హతలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మేనేజర్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ ఎన్. శ్రీనివాసరెడ్డి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

Fri, 14 February 2020
epaper.prajasakti.com/c/48993817